AIDS info net www.aidsinfonet.org

# వృద్ధులు మరియు హెచ్.ఐ.వి.

## OLDER PEOPLE AND HIV

Fact Sheet No. - 616

**ఎంతమంది వృద్ధులలో హెచ్.ఐ.వి ఉన్నది?**

దాదాపు 29% హెచ్.ఐ.వి రోగులు 50 సంవత్సరాలు పైపడిన వారే. కొన్ని పట్టణాలలో 37% రోగులు 50 సం॥ పైన ఉన్నవారే.

హెచ్.ఐ.వితో బాధపడుతున్న వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. హెచ్.ఐ.వితో బాధపడుతున్న వృద్ధులలో మూడు రకాల వారు ఉన్నారు. హెచ్.ఐ.వి. తమకు ఉన్నది అని ఈ మధ్యనే తెలుసుకున్న వృద్ధులు ఒకరకము మరియు కొత్తగా హెచ్.ఐ.వి సోకిన వృద్ధులు ఒక రకము. దాదాపు హెచ్.ఐ.వి సోకిన వృద్ధులలో సగం మందికి ఈ మధ్యనే అనగా 1 లేదా 2 సం॥ క్రితం వ్యాధి బారిన పడినవారు ఉన్నారు.

చాలా మంది 50 సం॥ వయస్సును వృద్ధాప్యంగా భావించరు. కానీ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ సంబంధించి లెక్కలు కట్టేటప్పుడు 50 సం॥ వయస్సును వృద్ధాప్యంగానే పరిగణిస్తున్నారు.

**ఏ కారణాల వలన వృద్ధులలో ఈ వ్యాధి సంక్రమిస్తుంది:**

**అందుకు అనేక కారణాలు కలవు:**

1. సాధారణంగా వైద్యులు వృద్ధులలో హెచ్.ఐ.వి కొరకు లేదా హెచ్.ఐ.వి సంబంధిత పరీక్షలు జరపరు.
2. వృద్ధులలో హెచ్.ఐ.వికి సంబంధించిన అవగాహన ఉండదు. (150 & 152 చూడండి)
3. చాలా మంది వృద్ధులు ఈ మధ్య కాలంలో ఒంటరి అయ్యి వుంటారు. అనగా భార్యను లేదా భర్తను కోల్పోయి వుంటారు. మరియు బాగా ఉన్నప్పుడు హెచ్.ఐ.వి మీద దాని లక్షణాల మీద అంత శ్రద్ధ చూపి ఉండకపోవచ్చు.
4. వృద్ధులకు సంబంధించిన హెచ్.ఐ.వి ని నిరోధించే కార్యక్రమాలు ఎక్కువగా లేవు.
5. చాలా మంది హెచ్.ఐ.వి యువకులకు మాత్రమే వస్తుంది అన్న అభిప్రాయంలో ఉంటారు.
6. వృద్ధులలో సురక్షితమైన లైంగిక సంబంధం గురించి ఎక్కువగా అవగాహన ఉండదు. (151 చూడండి)
7. మొత్తం మందుల వినియోగంలో 16% మందులు 50 సంవత్సరాలు పైబడిన వారే వినియోగిస్తున్నారు.
8. **అసురక్షితమైన లైంగిక సంపర్కము:** లైంగిక సంపర్కము ఇద్దరి పురుషుల మధ్యలోకాని లేదా స్త్రీ పురుషుల మధ్యకాని ఉండవచ్చు. వెయగరా వంటి లైంగిక చర్యలను ఉద్వేగపరిచే మందులు తీసుకొనుట వలన జరిగే లైంగిక సంపర్కం వలన వృద్ధులలో లైంగిక వ్యాధులు సోకుతాయి మరియు హెచ్.ఐ.వి కూడా వ్యాపించే ప్రమాదం ఉంది.
9. వైద్యులు వృద్ధులలో హెచ్.ఐ.వి వ్యాధి లక్షణాలు ఉన్నప్పటికి అది హెచ్.ఐ.వి అని నిర్ధారించి

చెప్పలేరు. ఎందువలన అంటే ఆ లక్షణాలు పెద్ద వయస్సు వలన వచ్చే లక్షణాలు లాగే ఉంటాయి.

10. వృద్ధులలో హెచ్.ఐ.వి ఉందని బయటకు తెలిస్తే అందువలన చాలా పెద్ద తప్పు జరిగినట్లుగా లోకం భావిస్తుంది. అది ఒక మచ్చగా అనుకుంటారు అందు వలన వృద్ధులకు హెచ్.ఐ.వి ఉన్నది అని తెలిసి నప్పటికీ కుటుంబానికి, మిత్రులకు తెలియనివ్వరు బయటపడరు.

**వృద్ధులలో వచ్చే హెచ్.ఐ.వి వ్యాధిలో ఏమైనా తేడాలు ఉన్నవా?**

హెచ్.ఐ.వి కి మంచి వైద్యం రాక ముందు వృద్ధులలో వచ్చే హెచ్.ఐ.వి వ్యాధి మీద పరిశోధనలు చేసారు. హెచ్.ఐ.వి సోకిన వృద్ధులు యువకుల కన్నా తొందరగా జబ్బుపడి మృతిచెందుతున్నారు. అని తెలుస్తుంది. ఎందువలన అనగా వృద్ధుల యొక్క రోగనిరోధక శక్తి చాలా బలహీనంగా ఉండుట అందుకు కారణం. మరియు వృద్ధులలో హెచ్.ఐ.వి ఒక్కటేకాదు వారికి అనేక వయస్సుతో వచ్చే ఇతర రోగాలు కూడా ఉంటాయి.

కానీ ఈ మధ్య కాలంలో చేసిన పరిశోధనలలో తెలిసింది. ఏమనగా హెచ్.ఐ.వికి వాడు ఆంటీరిట్రావైరల్ మందులు వృద్ధులలో తొందరగా పనిచేస్తున్నాయి. మరియు చాలా మంది ముసలివారు యువకుల కన్నా మంచిగా టైము ప్రకారం ప్రతిరోజూ మందులు తీసుకుంటారు. (405 చూడండి)

సిడీ4 సంఖ్య యువకులలో కోల్పోన్నంత త్వరగా వృద్ధులలో పెరగదు. వృద్ధులలో హెచ్.ఐ.వి మందుల ప్రభావం గురించి మనకు ఎక్కువ విషయాలు తెలియవు ఎందువలన అనగా మందు మీద పరీక్షలు చేసే సమయంలో వృద్ధుల మీద ప్రయోగించరు.

వైద్యం వలన కలిగే ఇతర ప్రభావాలు అందరిలో ఒకే విధంగా ఉంటాయి. కాని వృద్ధాప్యం వల్ల వచ్చే మార్పులు ఆ ప్రభావంను ఎక్కువ చేస్తాయి. ఉదాహరణకు వృద్ధాప్యంలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా వుంటుంది. మరియు పొట్టలో కొవ్వు ఎక్కువగా చేరే అవకాశం ఉంటుంది. కొందరి వృద్ధులలో హెచ్.ఐ.వి లేనప్పటికి బరువు తగ్గిపోతారు. ఇది హెచ్.ఐ.వి రోగులలో కనిపించే లక్షణం లాగానే ఉంటుంది.

వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలు హెచ్.ఐ.వి సోకటం వలన మరింత తొందరగా పెరిగిపోతాయి మరియు ప్రమాదకరంగా మారతాయి.

**సహజంగా వచ్చే ఇతర ఆరోగ్య సమస్యంలు:**

మనుషులు వృద్ధులు అయ్యే కొద్ది అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మరియు అవి జీవితకాలం ఉండిపోతాయి.

**వృద్ధాప్యం వలన వచ్చే ఆరోగ్య సమస్యలు ఏమనగా:**

1. గుండె జబ్బులు (652 చూడండి)
2. మానసిక సమస్యలు
3. ఎముకల జబ్బు లేదా సమస్యలు
4. అధిక రక్త పోటు
5. కాలేయం/ కిడ్నీ సమస్యలు (651)
6. మోకాళ్ళ నొప్పులు
7. చెక్కర వ్యాధి
8. జ్ఞాపక శక్తి తగ్గిపోవుట
9. అనేక రకాల

చాలా మంది వృద్ధులు వివిధ ఆరోగ్య సమస్యలను వ్యాధులను తగ్గించుకోటానికి చాలా రకాల మందులు వాడుతుంటారు. అటువంటి సమయంలో వారికి హెచ్.ఐ.వి మందులు కూడా కలిపి ఇవ్వడం వైద్యులకు కష్టం అవుతుంది. ఎందుకంటే చాలా మందులు ఒక్కసారే వేసుకుంటే మందులు పరస్పరము రియాక్ట అయ్యి ఏదైనా కొత్త సమస్యలు రావచ్చును.

**మానసిక సమస్యలు :** వృద్ధులలో ఆలోచనాశక్తి మరియు జ్ఞాపక శక్తికి సంబంధించి చాలా సమస్యలు ఉంటాయి. ఈ సమస్యలు హెచ్.ఐ.వి లక్షణాల లాగే కనిపిస్తాయి (505 పత్రిక చూడండి)

ఈ జ్ఞాపక శక్తికి సంబంధించిన సమస్యలు యాంటీ హెచ్.ఐ.వి మందులు వాడుట మొదలు పెట్టిన తరువాత కొంచెం తగ్గుతాయి. హెచ్.ఐ.వి సోకిన వృద్ధులలో జ్ఞాపక శక్తికి సంబంధించిన సమస్యలు దేనినించి వస్తునాయో అర్ధంకాదు. అవి వయస్సునించి వచ్చినవో లేదా హెచ్.ఐ.వి. వలన వచ్చినవో అర్ధంకాదు. ఈ మానసిక సమస్యలు యవస్సువలన మరియు వైరల్ లోడ్ రెండికి సంబంధించి వస్తాయి. కనుక జ్ఞాపక శక్తి లేదా మానసిక సమస్యలు ఎందువల్ల వచ్చినవో సరిగ్గా గుర్తించి వైద్యం తీసుకోవాలి.

**ముగింపు సమాచారం :** వృద్ధులలో హెచ్.ఐ.వి వ్యాధి బాగా ఎక్కువగా వస్తుంది. మొత్తం రోగులలో 29% వృద్ధులు ఉన్నారు. యువకులలో వచ్చినట్లుగానే వృద్ధులలో కూడా హెచ్.ఐ.వి వ్యాధి వస్తుంది. కాని వృద్ధులకు హెచ్.ఐవి వారికి కూడా వచ్చే ప్రమాదం ఉందని వారికి తెలియదు. హెచ్.ఐ.వి వారికి రాకుండా వారిని వారు ఎలా సంరక్షించుకోవాలో కూడ వారిలో అవగాహన లేదు.

వృద్ధులు అనేక ఇతర వ్యాధుల నుండి కూడా వారిని వారు రక్షించుకోవాలి. వారు అనేక ఇతర మందులు వాడుటవలన హెచ్.ఐ.వి మందులు వాటితో కలుపుట కష్టం అవుతుంది. హెచ్.ఐ.వి మందుల వలన కలిగే ఇతర రోగలక్షణాలు కూడా ఎందువల్ల వస్తున్నవి అని అర్ధంకాదు.